# కుటుంబ సభ్యుల మధ్యలో ఘనంగా పెళ్లిరోజు వేడుక





**వనపర్తి జిల్లా మన మహతి న్యూస్ ఫిబ్రవరి 21:** జీవితంలో అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఒకటి. పెళ్లి అంటే కేవలం రెండు హృదయాల బంధం మాత్రమే కాదు.. రెండు కుటుంబాలను ఏకం చేసే పవిత్రమైన బంధం. ప్రతి ఒక్కరూ సంతోషంగా, ప్రశాంతంగా ఉండే స్థిరమైన వైవాహిక జీవితాన్ని కోరుకుంటారు. కాబట్టి వివాహ ముహూర్తం కూడా బలమైనదై ఉండాలి. వివాహ ముహూర్తం బాగుంటే సంసారం కూడా బాగుంటుందనేది మన పెద్దల నమ్మకం. హిందూ సంప్రదాయంలో పెళ్లి ముహూర్తం అనేది ఒక శుభప్రదమైన సమయం మాత్రమే కాదు కొత్త దాంపత్య జీవితానికి ఒక దివ్యమైన ప్రారంభం. వధూవరుల జీవితంలో ఆనందాన్ని, సమృద్ధిని, సంపూర్ణతను తీసుకొస్తుంది. వనపర్తి జిల్లాలో మౌనిక అశోక్ కుమార్ ఇరువురు దంపతులకి ఫస్ట్ మ్యారేజ్ యానివర్సరీ వారి కుటుంబ సభ్యుల మధ్య లో ఘనంగా జరుపు కన్నారు. వీరు ఇరువురు దంప తులకి నిండు నూరేళ్ళ సుఖ సంతోషలతో ఉండాలి అని కుటుంబ సభ్యులు ఆశీర్వాదించారు.

# సేవాలాల్ మార్గమే మన మార్గం కావాలి.

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి ఉద్ఘాటన.**
**హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, ప్రేమకళ**







**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 21 న్యూస్**
హనుమకొండ గిరిజన భవన్ లో శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు సేవలాల్ మహారాజ్ కమిటీ ఆధ్వర్యం లో హనుమకొండ జిల్లా గిరిజన భవన్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం డిస్టిక్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రేమకళ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది.రమేష్ రాథోడ్ ఆర్డిఓ హనుమకొండ పర్యవేక్షణలో జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సన్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వ శాఖలకు ఆదేశించింది. ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా వి ఎన్ నాయక్, వివరించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా నాయిని రాజేందర్ రెడ్డి , శాసనసభ్యులు, హనుమకొండ పాల్గొన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే తొలుత కొబ్బరికాయ కొట్టి, నైవేద్యం సమర్పించిన అనంతరం సభా కార్యక్రమాలు పాల్గొన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గొప్ప తాత్వికవేత్త, సామాజిక పరివర్తకులు, గోర్ బంజారా జాతి ఐక్యత కోసం కృషిచేసిన మహానీయుడు అని కొనియాడారు. శ్రీ సేవలాల్ మహారాజ్, నాటి హైదరాబాద్ రాజ్యంలో బంజారాలు చేసుకునే వర్తక వ్యాపారాలకు స్వేచ్ఛని ఇవ్వాలని కోరారు వారి పశువుల మేతకు ఆశ్రమానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా జీవించే హక్కును, సౌకర్యాన్ని కల్పించాలని కోరిన వెంటనే నిజాం రాజు బంజారా హిల్స్ ప్రాంతాన్ని బంజారాలకు ఇనాం గా ఇచ్చాడు. స్వేచ్ఛగా వాడుకోవచ్చని ఆజ్ఞాపించారు. రాజ్యంలో తన గుర్రపుడెక్కల అడుగులు అడుగులు ఇందాక కనిపిస్తాయో అందాక బంజారా లు తమ పశువులను స్వేచ్ఛగా మేపుకునే హక్కును కల్పించారు, ఎవరైనా ఆటంకం కల్పిస్తే ముగ్గురిని సంహరించిన ఎలాంటి శిక్షలు విధించబడవని ఫర్మానా జారీ చేశారు అని రాజేందర్ రెడ్డి వారి చరిత్రను సబికులకు కళ్ల కట్టినట్టు వివరించారు. అదేవిధంగా భారతదేశంలోని బంజారాలకు వర్తక వ్యాపారానికి బ్రిటిష్ అడ్డగిస్తే ఎదురట్టడ్డి పోరాడాలని పిలుపును ఇచ్చిన యోధుడు సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ సేవాలాల్ పౌరుషాన్ని కొనియాడారు. అంతేకాకుండా మాంసము మత్తు ధుమపానీయం త్యాజించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా హన్మకొండలోని బంజారా భవన్ సుందరి కరణకు నిధులు కేటాయిస్తానని కమిటీ సభ్యులు కోరిన వెంటనే హామీ ఇచ్చారు. గిరిజన అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విశిష్ట అతిథులుగా "గోర్ సభ" జాతీయ అధ్యక్షులు, జై సింగ్ రాథోడ్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాత, సాంస్కృతిక విప్లవకారుడు, సర్వజన సమానత్వాన్ని ప్రబోధించిన సేవాలాల్ మహారాజ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ఎమ్మెల్యే సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సభ నిర్వహణ నాయకుడు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, వాంక్డోత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ, గిరిజన భవన్ నిర్వహణ అధ్వానంగా ఉందని, పెళ్లిళ్లు, పేరంటాలు ఇతర కార్యక్రమాలు నిర్వహిం చుకోవడానికి భవనం అనుకూలంగా లేదని దీన్ని వెంటనే ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తమ అభివృద్ధి నుండి నిధులు కేటాయించి మరమ్మతు చేయించాలని కోరారు. తమ నియోజ కవర్గంలోని గోర్ బంజారాలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయని ఘోరిక నాగమణి జవహర్లాల్ ఆలపించిన పాటలు సబికులందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, నునావత్ జవహర్లాల్, సమ్మయ్య రాథోడ్, సోము నాయక్. అర్పితా బాయ్, రిటైర్డ్ ఆర్డిఓ విద్యాసాగర్ నాయక్, జవహర లాల్ , ప్రొఫేసర్ రమేష్ నాయక్. భూక్య శ్రవణ్ కుమార్, .మూడ్ రమేష్, రాష్ట్ర నాయకుడు సునీల్ నాయక్. అజ్మీర వెంకట్, రమేష్, సర్పంచ్ రవి, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, జై సింగ్, అనసూయ బాయ్, సోనీ, కవిత గిరిజన విద్యార్థి నాయకులు శ్రావ్య శిరీష పావని శ్రావణి రమేష్ లాలు మొదలైన వారు పాల్గొన్నారు. లంబాడి సాంస్కృతిక ముత్యాలు సభికులందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. సేవాలాల్ జయంతికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న సేవాలాల్ ఉత్సాహ కమిటీ హనుమకొండ జిల్లా

# రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి సిపిఎం



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.మాగనూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రబి రైతు భరోసా పెట్టుబడి సాయం సాగుకాలం గడుస్తున్న సాయం అందకపోతే రైతు ఎలా బతకాలి అన్నదాత ఆకలి కేకలు వినబడడం లేదా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉంది తక్షణమే రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు ,భరత్ కుమార్ మంగలి అశోక్ పుంజనూరు మహాదేవ్ బొల్ల దేవప్ప గడ్డమీది నరసప్ప కొత్తపల్లి శంకరప్ప వడ్డే మారెప్ప ఎలిగండ్ల నర్సింలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మక్తల్ మండల కేంద్రంలో పలు.గ్రామాలకు. వెళ్లే రహదారులు.అధ్వానంగా. ఉన్నాయి.

**మన. మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం.ప్రజల తరఫున పాలకులకు, అధికారులకు ప్రధాన సమస్య దృష్టికి తీసుకొస్తున్న

మక్తల్ టౌన్ నుండి అనుగొండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి మీకు తెలియదా? అది రహదారిగా ఉందా లేక మట్టి దారిగా ఉందా? డాంబర్ రోడ్డు అనే పేరుకే ఉంది గానీ, వాస్తవంగా చూస్తే అది పూర్తిగా పాడైపోయింది. ప్రతిరోజూ ఆ దారిలో ప్రయాణించే ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు మీకు కనిపించవా?ఈ రహదారి మీద ఎన్నో గ్రామాలు ఆధారపడి ఉన్నాయి. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు కష్టాలు పడుతున్నారు. రోగులు ఆసుపత్రులకు చేరుకునేలోపే మరింత ప్రమాదంలో పడుతున్నారు. ఇంత జరుగుతున్నా, జిల్లా నాయకులు, మండల నాయకులు, ముఖ్యంగా పాలకులు ఎందుకు మౌనంగా ఉన్నారు?ఆ గ్రామ ప్రజలు ఓటు వేయలేదా? ఎన్నికల సమయంలో మీపై నమ్మకం ఉంచలేదా?



ఓట్లు కావాలంటే గ్రామాలకు వస్తారు. హామీలు ఇస్తారు. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన సమయంలో మాత్రం ఎందుకు కనిపించరు? ప్రజల బాధలు కంటికి కనబడినా కూడా చూసి చూడనట్టు వ్యవహరించడం ఎంతవరకు న్యాయం?ఇప్పుడు మళ్లీ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు సమీపిస్తున్నాయి. మళ్లీ ఓట్లు అడగడానికి వస్తారు. కానీ ఈసారి ప్రజలు ప్రశ్నిస్తారు. అభివృద్ధి ఎక్కడ? రహదారి ఎక్కడ? ఇచ్చిన హామీలు ఎక్కడ?మా ఓటు విలువైనది. మా నమ్మకం విలువైనది. ప్రజల సమస్యలను పట్టించుకోని వారిని ప్రజాస్వామ్య పద్ధతిలోనే సమాధానం చెప్పే హక్కు మాకు ఉంది.మక్తల్ నుండి అనుగొండ వరకు ఉన్న ఈ ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతులు చేసి, డాంబర్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రజల తరఫున గట్టిగా డిమాండ్ చేస్తున్నాము. ప్రజల సహనాన్ని పరీక్షించకండి. బాధలు పెరిగితే ప్రశ్నలు కూడా మరింత బలంగా వస్తాయి.

# మానవత్వాని.చాటుకున్న. మంత్రివర్యులు.వాకిటి శ్రీహరి

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**పదవి అంటే అధికారం కాదు.. అండగా నిలబడటం అని చాటారు,హోదా అంటే ఆజ్ఞాపించడం కాదు..
ఆత్మీయతను పంచడమని నిరూపించారు.
ముఖ్యమంత్రి పక్కన కూర్చునే ఆ పీఠం కంటే..
కార్యకర్త కష్టంలో తోడుండే ఆ నిలువెత్తు రూపమే గొప్పదని చాటిచెప్పారు!కార్యకర్త ఇంటింటా విషాదం నిండిన వేళ..
కన్నతండ్రిని కోల్పోయి ఆ బిడ్డ కన్నీరు మున్నీరైన వేళ..
మంత్రి అన్న గర్వం వీడి.. ప్రోటోకాల్ గోడలు దాటి..
సామాన్యుడిలా కదిలివచ్చారు మా 'పెద్దన్న'గా.
మీరు మోసింది కేవలం ఒక పార్థివ దేహాన్ని మాత్రమే కాదు..



వేలాది మంది కార్యకర్తల నమ్మకాన్ని!

మీరు వేసింది కేవలం నాలుగు అడుగులే కావచ్చు..
కానీ అది మానవత్వం వైపు వేసిన మహోన్నత ప్రయాణం.
అధికారం తలకెక్కని వినయం మీ సొంతం
అభిమానాన్ని గుండెల్లో నింపుకునే సంస్కారం మీ నైజశీ
పాడె మోసిన మీ భుజం
ఓదార్పునిచ్చిన మీ హృదయం
రాజకీయాల్లో ఒక కొత్త చరిత్రకు నాంది.మంత్రి వాకిటి శ్రీహరి మీరు నిజమైన నాయకుడు.అంతకంటే మిన్నగా ఒక గొప్ప మనిషి.శనివారం. నాగరాజన్న వారి నాన్న కోల్పోవచ్చు కాని వారికి నాగరాజు అన్న ఇంటికి పెద్దమనిషి గా ఉంటా అని ఇచ్చిన హామీ నిజంగా చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్న

# అనారోగ్యముతో మరణించిన ఆశా కార్యకర్త పద్మ కుటుంబని ప్రభుత్వం ఆదుకోవాలి.

**- సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్.**



**మన మహతి న్యూస్. నారాయణపేట జిల్లా.** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మిస్కిన్ డిమాండ్. నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్న మరికల్ మండలం చిత్తనూర్ గ్రామముకు చెందిన పద్మ అనారోగ్యంతో శనివారం రోజు మృత్యువాత పడ్డారని ఆమె కుటుంబమును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బాల్ రామ్ , తెలంగాణ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి మిస్కిన్ డిమాండ్ చేశారు .శనివారం రోజు చిత్తనూర్ గ్రామములో ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనారోగ్యంతో మరణించిన ఆశ కార్యకర్తలకు కనీసం అంత్యక్రియలు ఖర్చు కూడా ప్రభుత్వం అందజేయకపోవడం దారుణమని విమర్శించారు. మరణించిన ఆశ కార్యకర్త పద్మ కు ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారని అన్నారు. యూనియన్ తరపున తమ వంతు బాధ్యతగా అంత్యక్రియల ఖర్చు నిమిత్తం 5,000 రూపాయలు ఐదువేల రూపాయలు అందజేశారు. పద్మకు నివాళులర్పించిన వారిలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి అనురాధ, ఆశా యూనియన్ నాయకులు సుజాత లక్ష్మి సునీత, కృష్ణవేణి తదితరులు ఉన్నారు

# తండ్రి బాటలో తనయుడు...

**- క్రీడలపై పిఓ రాహుల్ ఐఏఎస్ స్పెషల్ ఫోకస్**

**మన మహతి న్యూస్ భద్రాచలం**
నాన్న వ్యాయామ ఉపాధ్యాయుడు కావడంతో చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకున్న బి. రాహుల్ ప్రస్తుతం భద్రాచలం ఐటీడీఏ పిఓగా గిరి బిడ్డల క్రీడాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నా రు. గిరిజన విద్యార్థులను ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పాఠశాలలకు విస్తృతంగా క్రీడా పరికరాలు అందిస్తు న్నారు.2024--26 విద్యా సంవత్సరాల్లో ట్రైబల్ వెల్ఫేర్ క్రీడా పాఠశాలలు కచనపల్లి, కిన్నెరసాని సహా అనేక ఆశ్రమ పాఠశాల లకు లక్షల రూపాయల విలువైన పరికరాలు కొనుగోలు చేసి అందించారు. మొత్తం రూ.34 లక్షలకుపైగా వ్యయం చేసి గిరిజన బాలబాలికలకు అవసరమైన సదుపాయాలు కల్పిం చారు.ఈ ప్రోత్సాహంతో రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల్లో భద్రాచలం ఐటీడీఏ వరుసగా రెండుసార్లు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించింది. రెజ్లింగ్, హాకీ వంటి విభాగాల్లో విద్యార్థులు జాతీయస్థాయిలోనూ ప్రతిభ చాటుతున్నారు.స్వయంగా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడైన రాహుల్ ఐఏఎస్ ప్రతిరోజూ సాధన చేస్తూ, పాఠశాలల్లో పిల్లలతో కలిసి ఆటలాడుతూ వారిని



ఉత్తేజపరుస్తున్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ గిరి బిడ్డలు రాణించాలని కృషి చేస్తూ క్రీడా వికాసానికి కంకణబద్ధులై



ముందుకు సాగుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాల ప్రతిభకు పట్టం

**- రాష్ట్ర స్థాయిలో రాణించిన భద్రాచలం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని శ్రీమేధ**



**మన మహతి న్యూస్ భద్రాచలం**
భద్రాచలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీ మేధా రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రతిష్టాత్మకమైన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్ టిఎ) నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో తన అసాధారణ ప్రతిభను కనబరిచి, అటు పాఠశాలకు మరియు ఇటు భద్రాచలం పట్టణానికి విశేష కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా క్రమశిక్షణ, కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని శ్రీమేధా ఈ విజయం ద్వారా నిరూపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి రమ గారి సమర్థవంతమైన నాయకత్వంలో, ఉపాధ్యాయురాలు శ్రీమతి అరుణ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వాన్ని పలువురు కొనియాడారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈ ఎల్ టి ఎ) జిల్లా కార్యదర్శి మీరా హుస్సేన్, పి. ఎస్. వి. ప్రసాద్ బాబు, మరియు భద్రాచలం కన్వీనర్ లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినిని, ఆమెకు అండగా నిలిచిన ఉపాధ్యాయులను ఘనంగా అభినందించారు. ఈ విజయం కేవలం ఒక బహుమతి మాత్రమే కాదని, పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాలల తరగతి గదుల నుండి కూడా మహత్తరమైన కలలు నిజమవుతాయని చాటిచెప్పే ఒక స్ఫూర్తిదాయకమైనసందర్భమని పాఠశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్:

**- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**
**- సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవం లో పాల్గొన్న మంత్రి...**
**- బంజారా మహిళ తో కలిసి నృత్యం చేసిన మంత్రి.....**
**- బంజారాల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సహకారం అందిస్తా....**
**- విగ్రహ దొంగలను అరెస్టు చేయాలని ఏఎస్పీకి ఆదేశించిన మంత్రి.**
**- బంజారా కమ్యూనిటీ హాల్ కోసం నిధులు ఇస్తాము. పీడీత ప్రజల ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్.. మేయర్ గుండు సుధారాణి**
**- జయంతి లో పాల్గొన్న... ఆర్డీవో సుమ,ఏ ఎస్పీ శుభం, అధికారులు, బంజారా నేతలు**





**వరంగల్, ఫిబ్రవరి 21 :**
పీడిత వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ కొనియాడారు. సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతిని పురస్కరించుకొని వరంగల్ పరిధి 19 వ డివిజన్ కాశీబుగ్గ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి పాల్గొని బంజారాలతో కలిసి నృత్యాలు చేసి సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి డోలు వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డి టి డి ఓ నారాయణ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం గురువు సంత్ సేవాలాల్ అని ఆయనను జగదాంబ మాత అంశంగా బంజారాలు భావిస్తారని తన జీవితాన్ని సమాజ సేవ కోసం అంకితం చేశారని ఆయన చేసిన సామాజిక సేవలు సంస్కరణలు అనేకం అని సేవాలాల్ మహారాజ్ కేవలం ఆధ్యాత్మిక గురువే కాదని బంజారాల జాతిని చైతన్యం చేసిన గొప్ప మహనీయుడని ఆ కాలంలో ఉన్న మూఢనమ్మకాలను జంతు బలులను తీవ్రంగా వ్యతిరేకించారని జీవ హింస మహా పాపం అని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానం ధూమపానం మనిషి తో పాటు గా కుటుంబాలను నాశనం చేస్తాయని వాటిని విడనాడాలని సేవాలాల్ సూచించారని వందల సంవత్సరాల క్రితమే మహిళలకు సమాన గౌరవం ఇవ్వాలని వారిని గౌరవించాలని ప్రబోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ఆయుర్వేదం పట్ల అవగాహన ఉండడం వల్ల ప్రకృతి వైద్యం తో అనేక మందిని రోగాల నుండి విముక్తి కలిగించారని అన్నారు. మహిళలు, పీడిత వర్గాల సమానత్వం కోసం సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకం ఆచరణీయమని, బంజారా బిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారి అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. సత్యం, అహింస, మానవత్వం, సమానత్వానికి ఉన్నతమైన నైతిక విలువల సందేశాన్ని వ్యాప్తి చేయడం ద్వారా సమాజంలో నూతన చైతన్యాన్ని నింపారని, ఆయన స్ఫూర్తిదాయకమైన జీవితం దేశ ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తుందని సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు చూపిన శాంతి మార్గాన్ని, ఆయన బోధించిన జీవన విలువలను మనసారా స్మరించుకుందామని మాంత్రి పిలుపునిచ్చారు. నగరం లో బంజారాల కోసం సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణం తో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఇందుకోసం జిల్లా కలెక్టర్, మేయర్ లతో చర్చించి ఏర్పాటు కు సహకరిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ క్రమం లో అక్కడే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని, బంజారాలకు గిరిజనులకు రెండు పడకల గదుల ఇళ్ళను అందజేయడానికి బంజారా ప్రతినిధులు రాతపూర్వకం గా వినతి పత్రం అందజేస్తే పరిశీలిస్తామని, గతం లో ఖమ్మం రోడ్డు ప్రాంతం లో దొంగిలించబడ్డ విగ్రహం కు సంబంధించి అట్టి చర్యకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని ఏ సి పి ను ఆదేశిస్తున్నట్లు ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికం గా నిర్వహించడం అభినందనీయం అని,సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం సేవలు అందించారు సంపద కంటే సంస్కారం ముఖ్యమని,అధికారం కంటే ఆదర్శం ప్రధానమని సూచించారని మేయర్ అన్నారు. ఈ సందర్భం గా బంజారా ప్రతినిధులు మంత్రి, మేయర్ అధికారులు కార్పొరేటర్ లు మీడియా ప్రతినిధులను బంజారాల సంప్రదాయ తలపాగాలను ధరింపజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జయంతి నిర్వహణ కమిటీ చైర్మన్ భూక్య మోతిలాల్ నాయక్ కార్పొరేటర్ లు పోశాల పద్మ ఓని స్వర్ణలత భాస్కర్ వస్కుల బాబు బాల్నే సురేష్ చింతాకుల అనిల్ కుమార్, బసవరాజు కుమారస్వామి, ఆర్ డి ఓ సుమ ఏ సి పి శుభం, ట్రైనీ ఐ పి ఎస్ మనీషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజ్.గోర్ సిక్వాడి మీడియా వింగ్ అధ్యక్షులు బాలాజీ నాయక్ , గోర్ సేనా అధ్యక్షులు ఫణి కుమార్, జవహర్ లాల్,తిరుపతి, వినేష్,లోక్ నాయక్, ఈర్య, విజయ్, మల్సూర్, సజ్జ న్, ఉదయ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.....

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై కఠిన చర్యలు తప్పవు : డీఎంహెచ్‌వో డా. ఉమా గౌరి







**మన మహతి న్యూస్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి 21 (ప్రతినిధి):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం నిబంధనలను అతిక్రమించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరి హెచ్చరించారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశం ఆమె అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రీ- కాన్సెప్షన్ అండ్ ప్రీ -లాటల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్స్ (ప్రోబిడియెంట్ ఆఫ్ సెక్స్ సెలక్షన్) యాక్ట్ అమలుపై విస్తృత చర్చ జరిగింది. జిల్లాలో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో తనిఖీలను ముమ్మరం చేయాలని నిర్ణయించారు.కొత్తగా ప్రారంభమవుతున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ల అనుమతులు మరియు పాత సెంటర్ల పునరుద్ధరణ దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, అవసరమైన రికార్డులను సక్రమంగా నిర్వహించకపోయినా సంబంధిత సెంటర్ల లైసెన్సలను రద్దు చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. గీత, జనటిస్ట్ డా. స్వర్ణలత, ఎన్‌జీఓ ప్రతినిధి శ్రీమతి హైమా వతి, డిప్యూటీ డెమో శ్రీమతి వసంత తదితరులు పాల్గొన్నారు. చట్టం సమర్థవంతమైన అమలుకు పలు సూచనలు చేశా రు.జిల్లాలోని అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రాలు ప్రభుత్వ నిబంధ నలకు కచ్చితంగా లోబడి పనిచేయాలని కమిటీ సభ్యులు ఆదేశించారు.

## ముక్ ప్రజా గళం 2-వ వార్షికోత్సవ క్యాలెండర్ను ఆవిష్కరించిన మాదిగ ప్రతి నిధుల బృందం





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.21** తిరువూరు ముక్ ప్రజా గళం న్యూస్ కార్యాలయానికి విచ్చేసిన (ఎమ్మార్పీఎస్ )మాదిగ అధినేతలను ఘనంగా కార్యాలయానికి ఆహ్వానించిన న్యూస్ ఛానల్ చైర్మన్ మెహర్ బాబా ఈ సందర్భంగా ఛానల్ 2-వ వార్షికోత్సవ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన మాదిగ అధినేతలు ఈ సందర్భంగా వారికి పూల బుఖ్యాలతో సత్కరించిన మూక్ ప్రజా గళం ఛానల్ చైర్మన్ మెహర్ బాబా,యాంకర్ అండ్ ఎడిటర్ కె.భ్రమరాంబ.ఈ కార్యక్రమంలో మాదిగ యువ నాయకులు బాలమర్తి సురేష్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సింగ పోగు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావు పాలెం ఆర్గానిక్ ఉత్సవాన్ని ప్రారంభించిన - రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ చైర్మన్ శావల దేవదత్ - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్:ఫిబ్రవరి.22**
ఎ.కొండూరు (మం) కృష్ణారావుపాలెం లో ఎన్టీఆర్ జిల్లా సేంద్రియ మేళా ఆర్గానిక్ రైతోత్సవాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్,జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా. జిల్లాలో అనేకమంది రైతులు ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారు. అదే విధంగా వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు కానీ ఇద్దరి మధ్యలో దూరం ఏర్పడుతుంది.రైతులకు సాంకేతికపరంగా అభివృద్ధి చేసి మార్కెట్ పరంగా ఒక వ్యవస్థను ఏర్పాటు కానుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు సాధికారక సంస్థ ఆర్గానిక్ వ్యవసాయం పైనే ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వేదికల పైన ఆర్గానిక్ వ్యవసాయం గొప్పతనం గురించి వివరించడం జరిగింది. ఎంపీ,ఎమ్మెల్యే అందరూ సహకారంతో జిల్లాలో మొదటిసారిగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా.రైతులకు అన్ని విధాలుగా ఆర్గానిక్ పంటలపై అవగాహనతో పాటు టెక్నాలజీ ఎలా సద్విని చేసుకోవాలి.పండించిన పంటలు ఎలా విక్రయించుకోవాలి అనేదానిపై ఈ కార్యక్రమం దోహదపడుతుంది.ఈ కార్యక్రమం నేడు ఇక్కడతో పాటు రేపు విజయవాడ జరుగునుంది. రేపు విజయవాడలో వినియోగదారులతో పాటు గ్రేటర్ కమ్యూనిటీ సైంటిస్టులను కూడా హాజరవుతున్నారు. రైతుల పండించిన పంటలు ఏ విధంగా ప్యాకింగ్ చేసుకోవాలి ఎలా విక్రయించుకోవాలి అనేది సమావేశం జరుగుతుంది. మీడియానే మొదటి అంబాసిడర్లను ఆర్గానిక్ పంటలను ప్రమోట్ చేసే బాధ్యత పాత్రికేయులుదే అన్నారు.భవిష్యత్తులో ఆర్గానిక్ ఆహారమే గేమ్ చేంజర్ గా మారనుంది.ఇప్పటికీ ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని మరి కొంచెం కష్టపడితే జిల్లా కూడా ప్రథమ స్థానంలోవస్తుంది జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా ఆర్గానిక్ వ్యవసాయం ఇంటర్ ప్యునర్ గా ఉందని యంగ్ జనరేషన్ ను మోటివేషన్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,నాలుగు మండలాల కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## గిరిజన సర్పంచ్‌పై అగ్ర కులస్తుల దాడి.. ఇద్దరిపై పోలీసులకు ఫిర్యాదు

**నిడమనూరు, ఫిబ్రవరి 21:** మండల పరిధిలోని రేగుల గడ్డ సర్పంచ్ ధనావత్ గుణ నాయక్‌పై కొందరు దాడికి పాల్పడ్డారు. నిరూపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మరొక చోట పాతాలని చెప్పినందుకు ఆయనపై రెడ్డి కులస్తులు దాడికి దిగారు. గ్రామాభివృద్ధికి పాటుపడాలని తన మంచి ఆలోచనను అర్థం చేసుకోకుడా తనపై దాడికి దిగిన ఇద్దరిపనై సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధిత సర్పంచ్ కథనం ప్రకారం... రేగులగడ్డ పంచాయతికి ఇటీవల 30 విద్యుత్ స్తంభాలు మంజూరయ్యాయి. విద్యుత్ స్థంబాలను అవసరం ఉన్నచోట ఏర్పాటు చేయాలని సర్పంచ్ ధనావత్ గుణ నాయక్ భావించారు. ఈ క్రమంలోనే శనివారం చామల ఉపేందర్ రెడ్డి ఇంటి ముందు నిరూపయోగంగా ఉన్న స్తంభాన్ని మరో చోట పాతాలని విద్యుత్ సిబ్బందికి సర్పంచ్ సూచించారు.

## గరికపాటి సాంబశివరావు జ్ఞాపకార్థ సందర్భంగా - భగవాన్ శ్రీ రమణ మహర్షి ఆశ్రమం కు రైస్ బ్యాగ్ లు నిత్యవసరకులు వితరణ



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.22ం

గరికపాటి సాంబశివరావు జ్ఞాపకార్థం సందర్భంగా భగవాన్ శ్రీ రమణ మహర్షి ఆశ్రమం కు రైస్ బ్యాగులు నిత్యవసర సరుకులు వితరణ ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామానికి చెందిన గరికపాటి సాంబశివరావు కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో అకాల మరణం చెందారు. వారి జ్ఞాపకార్థం పట్టణ పరిధిలోని జన్మభూమి రోడ్ లో గల భగవాన్ శ్రీ రమణ మహర్షి అంధులు,వికలాంగులు, వృద్ధులు,అనాధ బాలబాలికల ఆశ్రమం లో రెండు రైస్ బ్యాగులు నెలకి సరిపడా నిత్యవసర వస్తువులు,కూరగాయలు,పళ్ళు ఫలహారాలు వితరణగా అందజేశారు.సాంబశివరావు జ్ఞాపకార్థం బియ్యం,నిత్యవసర వస్తువులు ఆశ్రమం కు వితరణగా అందించినందుకు ఆశ్రమ నిర్వాహకులు వెంపాటి అబ్రహం మణిరత్నం వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమైక్య ప్రెస్ క్లబ్ ఒహెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు ఎద్దిబోయిన నరేష్, సెక్రటరీ బి.వి.ఆర్,తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్,గౌరవ సలహాదారులు కోలా సునీల్ బాబు,ఎంపీటీసీ గోపాలకృష్ణ,ప్రెస్ క్లబ్ సెక్రటరీ షేక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాష్ 55వ జన్మదిన వేడుకలు వైభవంగా





మన మహతి న్యూస్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి 21 (ప్రతినిధి):

ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్ 55వ జన్మదిన వేడుకలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ, వారి హక్కుల సాధనలో ముందుండే నాయకుడిగా రవి ప్రకాష్ సేవలను సహచరులు స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, గజమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులందరి మధ్య ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన సేవా నిరతిని కొనియాడారు. రవి ప్రకాష్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని సహచరులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు శామ్యూల్ పాల్, జిల్లా కార్యదర్శి బి. భరత్ కుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, యూనియన్ అడ్వైజర్ సంజయ్ సింగ్ పాల్గొన్నారు. అలాగే మల్కాజిగిరి యూనిట్ కార్యదర్శి శ్రీమతి అరుణ, కుత్బుల్లాపూర్ యూనిట్ ప్రతినిధి శ్రీమతి నజీమా, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి లింగాల అక్షయ్ కుమార్, కార్తీక్, శ్రీమతి ఉమ, కిషోర్ తదితరులతో పాటు వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డీఎస్పీ తో కలిసి మొక్కలు నాటిన విశ్వామిత్ర చౌహాన్

**- విశ్వా ను ప్రత్యేకంగా అభినందించిన డీఎస్పీ ఆదినారాయణ**



మన మహతి న్యూస్ కొత్తగూడెం

పర్యావరణ పరిరక్షణ కొరకు వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ మాతృ భాష దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ తో కలిసి కొత్తగూడెం డీఎస్పీ కార్యాలయం ఆవరణంలో 1360వ మొక్కగా బత్తాయి మొక్కను నాటారు.ఇటీవల నూతనంగా డీఎస్పీ బాధ్యతలు చేపట్టినందుకుగాను శు భాకాంక్షలు తెలిపారు. విశ్వామిత్ర చౌహాన్ ప్రకృతికి చేస్తున్న సేవలను తెలుసుకున్న డి.ఎస్.పి విశ్వామిత్రను ప్రత్యేకంగా అభినందించారు

# జిల్లాలోని పారిశ్రామిక వాడలలో మహిళల సురక్షిత ప్రయాణానికి ఉచిత బస్సు సౌకర్యం

**- సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ఒ న్యూల్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షీ-షట్లర్ పేరుతో ఉచిత బస్సు.**

**- షీ-షట్లర్ బస్సు ను ప్రారంభించిన.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**





సంగారెడ్డి,ఫిబ్రవరి 21,మన మహతి న్యూస్ :

నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "షీ-షట్లర్" బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా పాశమైలారం పరిశ్రమలలో విధులు నిర్వహిస్తున్న మహిళల భద్రత, సురక్షిత ప్రయాణానికి సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ కట్టుబడి ఉందని తెలిపారు. ఎస్.ఎస్.ఎస్.సి ఆధ్వర్యంలో న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో నూతన "షీ-షట్లర్" బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లాలో ప్రజల, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్యల నియంత్రణ మరియు మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ పోలీసు శాఖ మరియు కంపెనీల అనుసంధానంతో పనిచేస్తోందన్నారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక బస్సు సౌకర్యం అవస రమని భావించి "షీ-షట్లర్" ప్రారంభించామని పేర్కొన్నారు.ఈ బస్సు ఇస్నాపూర్ నుండి ఇంద్రకరణ్ రూట్‌లో రోజుకు ఉదయం నుండి సాయంత్రం నడుస్తుందని తెలిపారు. ఆ మార్గంలో ప్రయాణించే మహిళలు మరియు పాఠశాల విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ బస్సు జీపీఎస్‌కు అనుసంధానమై ఉండటంతో బస్సు ప్రస్తుత స్థానం మరియు సమయ వివరాలను సులభంగా తెలుసుకోవడానికి సులువుగా ఉంటుంది అన్నారు. మహిళలు తప్పనిసరిగా "టి-సేఫ్" యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, మీ ప్రయాణ వివరా లను ఈ యప లో అప్లోడ్ చేయడం ద్వారా మీ ప్రయాణాన్ని పోలీసులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంది అన్నారు. ఏదైనా ఆపద సమయంలో డైల్ 100 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఎస్.సి జనరల్ సెక్రటరీ సత్యనా రాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఇతర ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మె ంట్ కమిటీ సభ్యులు మరియు ఐలా పాశమైలారం కమిటీ సభ్యులు, న్యూల్యాండ్ కంపెనీ సెక్రటరీ శారద, హెచ్.ఆర్ ఒ ఐ ఆర్ డి.వి.రెడ్డి, హెచ్.ఆర్ డి.జి.యం. సూర్య భగవాన్, న్యూల్యాండ్ ఫౌండేషన్ సి.ఎస్.ఆర్ యాదగిరి, అడ్మిన్ నవీన్, రఘునాథ్, ప్లాంట్ హెడ్ మహేష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# డిప్లమా కోర్సులు భవిష్యత్తుకు పునాదులు.

**- కిన్నెరసాని లో ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్స్ అవగాహన సదస్సు.**



మన మహతి న్యూస్ పాల్వంచ తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్య కమిషనర్ ఆదేశానుసారం మరియు రుద్రంపూర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ సూచన మేరకు పాల్వంచ మండలంలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశాలపై అవగాహన కల్పించిన కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్స్ శ్రీనివాస్, కృష్ణ, తరుణ్ తేజ. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రుద్రంపూర్ నందు 2026..27 అడ్మిషన్స్ మరియు వివిధ కోర్సుల గురించి పూర్తి సమాచారాన్ని అందించారు. భవిష్యత్తులో డిప్లమా చేసిన విద్యార్థులకు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయో విపులంగా వివరించారు. పాఠశాల హెచ్ఎం ఎన్ చందు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కొరకు డిప్లమా ఒక మంచి వరమని.. ప్రవేశ పరీక్షలలో అర్హత పొంది సీటు సాధించాలని అన్నారు. ఈ అవగాహన సదస్సులో క్రీడ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి.





సంగారెడ్డి, ఫిబ్రవరి 21, మన మహతి న్యూస్ :

పల్లెల సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగిం చుకోవాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశు ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.గ్రామ పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దే ందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొంది ంచుకోవాలని, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మరియు ఇన్‌చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల విజయవంతం




మన మహతి న్యూస్ పాల్వంచ

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ, వేపలగడ్డ సర్పంచ్ నూనావత్ సేవా,లాలుతండా సర్పం చ్ హథీరాం, సంజయ్ నగర్ సర్పంచ్ లైలా లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ వార్డు సభ్యులు అభిన ందనలు తెలిపారు. పంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని సర్పంచ్లు తెలిపారు.

# ఏరిక పాడులో వివాహిత పై హత్యాచార ప్రయత్నంలో తప్పించుకొని పోలీసులను ఆశ్రయించిన బాధితులను పరామర్శించిన

**- సామాజిక వేత - మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి!**

**- ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వాసం!**



మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.22

ఇరిగేపాడు గ్రామంలో అత్యాచారయత్నం జరిగిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆ సమయంలో జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్న సామాజిక వేత - మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా. ఈ సందర్భంగా బాధితులు వివరించిన వివరాలు.తిరువూరు మండలం ఎరికేపాడు గ్రామానికి చెందిన ఏరువా గాయత్రి పద్మశాలి కులానికి చెందిన ఏరువ గాయత్రి అనే వివాహిత పై అదే గ్రామానికి చెందిన సురగశీ శ్రీనివాసరావు గతంలో కూడా అత్యాచారయత్నం చేయటానికి ప్రయత్నించినట్లు వారి వివరించారు.

ఈ విషయాలు మర్చిపోకముందే కొద్ది రోజులు క్రితం అదే సురగం శ్రీనివాసరావు అనే వ్యక్తిఈ మహిళాపై ఇంట్లో ఎవరూ లేరు సమయంలో గాయత్రి ఒక్కతే ఇంట్లో ఉన్న సమయంలో మహిళా పై అత్యాచారం చేయుటకు ప్రయత్నించి న సమయములో అతడి నుండి ఆమె తప్పించుకొని బయటికి వచ్చి కేకలు వేయగా పారిపోయిన సందర్భంలో పారిపోతున్న సమయంలో ఈ విషయం ఎవరికైనా చెబితే నేను చంపేస్తాను నీ భర్తను చంపుతాను అంటూ భయభ్రాంతులకు గురిచేసిన సందర్భాలలో భర్త సహాయంతో తిరువూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు తమకు న్యాయం చేయాలని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని భార్యాభర్తలు గత కొద్ది రోజులు స్టేషన్ చుట్టూ తిరిగినా గాని వారికి పోలీస్ వారి నుండి సరైన న్యాయం జరగలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏమి జరిగిందో త్వరలోనే పోలీసు వారితో ఈ విషయాలపై చర్చించిన తర్వాత పై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళతానని సామాజిక వేత,మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్ర ప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా వారికి తెలిపి ఓదార్చారు. పూర్తి వివరాలు మరో సంచికలో

# ఏఐ పై మాజీ ఉప రాష్ట్రపతి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి :** సాంకేతికతలో వడివడిగా దూసుకెళ్తున్న కృత్రిమ మేథస్సు పై భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ అంటే భయ మేస్తుందని, వింటేనే వణుకు పుడుతోందని ఆయన పేర్కొన్నారు.విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విధ్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐతో మానవ సంబంధాలు మంటగలసి పోతాయోమోనని భయమేస్తోందని, వావివరుసలు ఎక్కడ మరిచిపోతారెమోనన్న భయం నాలో ఉందని అన్నారు. దీనికి పరిష్కార మార్గాన్ని ఆయన సూచించారు.విద్వేషాలు రెచ్చగొట్టకుండా ఏఐని కట్టడి చేయాలని, ఏఐపై ఉన్న భయాలు తొలగించి ఏఐని అదుపులోకి చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. నైతిక పద్ధతుల్లో విలువలతో కూడిన సాంప్రదాయబద్ధంగా ఏఐని ఎలా ఉపయోగించుకోవాలన్నది సవాలేనని అన్నారు. లేని పక్షంలో ఏఐ మహాభూతమై సమాజాన్ని సంక్షోభమార్గంలో తీసుకు వెళుతుందని వెల్లడించారు.ఏఐ వల్ల మానవాళికి నష్టం జరుగకుండా ప్రధాని మోదీ పలు సూచనలు చేశారని వివరించారు. సమాజం కూడా ఎప్పటికప్పుడూ స్పందించి పలు సూచనలు చేయాలని కోరారు. కేంద్రంలోని నరేంద్రమోదీ, ఏపీలో చంద్రబాబు నాయుడు ఏఐని టెక్నాలజీని ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంసించారు. రాజకీయ నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వాళ్లంతా ఓడిపోయారని అన్నారు.

# ఏపీలో కాంగ్రెస్ కార్యాలయాలపై కోడిగుడ్లు, రాళ్లతో దాడి

**అమరావతి :**ఏపీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇప్పటికే కూటమి వర్సస్ వైసీపీ మధ్య రాజకీయం పతాక స్థాయికి చేరింది. ఇదే సమయంలో ఢిల్లీలో చోటు చేసుకున్న పరిణామాలు ఏపీలోని పలు జిల్లాల్లో ప్రభావం చూపించాయి. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ లో యూత్ కాంగ్రెస్ చేసిన నిరసన పైన బీజేపీ సహా పలు పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వైసీపీ, బీఆర్ఎస్ నేతలు సైతం ఈ తీరును తప్పు బట్టారు. కాగా.. తాజాగా ఏపీలోని కాంగ్రెస్ కార్యా లయాల పైన బీజేపీ మద్దతు దారులు దాడులు చేయటం సంచల నంగా మారింది .తాజాగా ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్ లో యూత్ కాంగ్రెస్ శ్రేణులు చొక్కాలు లేకుండా సదస్సు జరుగుతున్న ప్రాం తంలో చేసిన నిరసన.. ఆ తరువాత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల వ్యవహారం కలకంగా మారింది. ఈ అంశం పైన బీజేపీ నేతలు సీరియస్ గా స్పందించారు. యూత్ కాంగ్రెస్ తీరును తప్పు బట్టారు. ఈ వ్యాఖ్యలు ఏపీలో ఉద్రిక్తతకు దారి తీసాయి. ఏపీలోని పలు జిల్లాల్లో బీజేపీ యువమోర్చా శ్రేణులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై దాడులకు దిగాయి. కాగా . గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ కార్యాలయంపై రాళ్ళు, కోడి గుడ్లతో బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీవర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీపై దాడి జరిగినట్లు ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతిగా బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెసు కార్యకర్తలు నినాదాలు చేశారు. పోలీసుల తీరుపై మస్తాన్ వలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఆఫీస్‌లపై దాడులు చేస్తుంటే పోలీసులు చోద్యం చూస్తారా అంటూ మండి పడ్డారు.దాడుల పై షర్మిల సీరియస్అదే విధంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కోడిగుడ్లు, టమో టాలతో కాంగ్రెస్ పార్టీ ఆఫీసుపై రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, అనుచరులు దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీసు గేటు ధ్వంసం చేసి ఫ్లెక్సీలను చింపేశారు. దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద భారీగా పోలీసులు మోహరించారు. విజయనగరం జిల్లా లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం చేసుకుంది.




# తిరుమల, తిరుపతి దేవస్థానానికి హైదరాబాద్ భక్తుడు భారీ విరాళం



**తిరుమల :** వడ్డీకాసులవాడు వేంకటేశ్వరస్వామికి హైదరాబాద్ కు చెందిన శివకోటి సిద్ధార్థ అనే భక్తుడు భారీ విరాళాన్నిఅందజేశారు. శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించి తన భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు.తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీకలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 68,156 మంది భక్తులు దర్శించుకోగా 28,295 మంది తలనీలాలు సమ ర్పించుకున్నారు. భక్తులు కానుకల వల్ల హుండీకి రూ. 3.46 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.

# ఏపీలో డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీల జారీలో కీలక మార్పు-త్వరలో జారీ..




**అమరావతి :**ఏపీలో వాహనదారులకు జారీ చేసే డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ల సర్టిఫికెట్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ చిప్ ఆధారిత స్మార్ట్ కార్డుల్ని వాహనదారులకు జారీ చేస్తుండగా.. వాటి స్థానంలో తక్కువ ఖర్చుతో మరో మార్పు తీసుకొస్తున్నారు. ఇది వెంటనే అమల్లోకి రాబోతోంది. దీంతో గతంలో జారీ అయిన కార్డుల స్థానంలో వీటిని తీసుకునే అవకాశం కల్పించడంతో పాటు కొత్త కార్డుల్ని సైతం ఇదే విధానంలో జారీ చేయబోతున్నారు.కొత్త వాహనాలు కొనుగోలు చేసినప్పుడు జారీ చేసే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ)కార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ పాసయిన తర్వాత జారీ చేసే స్మార్ట్ కార్డుల్ని గతంలో చిప్ ఆధారిత వ్యవస్థలోకి మార్చారు. దీంతో ఈ స్మార్ట్ కార్డులపై చిప్ కనిపించేది. ఇందులోనే సదరు కార్డుకు సంబంధించిన డేటా అంటే స్టోర్ అయ్యేది. కానీ ఇప్పుడు చిప్ స్థానంలో క్యూఆర్ కోడ్ తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వానికి డబ్బులు ఆదా కాబోతున్నాయి.గతంలో తీసుకొచ్చిన చిప్ ఆధారిత విధానంలో ప్రతీ ఆర్సీ లేదా డీఎల్ స్మార్ట్ కార్డు కోసం రూ.200 ఫీజు, పోస్టల్ ఛార్జీలు రూ.35 కలిపి రూ.235 ముందుగానే వసూలు చేసేవారు. కానీ కార్డులు మాత్రం ఇళ్లకు వచ్చేవి కావు. ఆ తర్వాత 2023 నుంచి వాహనదారుల నుంచి ఈ ఛార్జీలు వసూలు చేయడం మానేసి, కార్డులు జారీ చేయడం కూడా మానేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాగానే 2024 అక్టోబర్ 1 నుంచి మళ్లీ ఈ ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

# వేసవిలో తిరుమలకు వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్

**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శనివారం నాడు 57,682 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 27,020 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.65 కోట్ల రూపా యల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అంది ంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. కృష్ణ తేజ గెస్ట్ హౌస్ వరకు క్యూ లైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది.వేసవి సెలవుల్లో తిరుమలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ చర్యలు చేపట్టింది. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికలను రూపొందించుకుంటోంది. దీనిపై టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు- మూడు సంవత్సరాల వేసవి డేటాను పరిగణనలోకి తీసుకుని భక్తుల సంఖ్య, వేచి ఉండే సమయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, మంచినీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్ వేయాలని నిర్ణయించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయనున్నారు. నడ కదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేస్తారు.వేసవిలో కంపార్ట్ మెంట్లు, క్యూలైన్లల్లో ఈవో తెలిపారు.



# సమాచార హక్కు దరఖాస్తుల్లో కీలక మార్పు-ఇకపై ఇలా-సర్కార్ జీవో..




**ఢిల్లీ:**సమాచార హక్కు చట్టం ప్రకారం విధిగా ఇవ్వాల్సిన సమాచారాన్ని అడ్డుకుంటున్న ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు తాజాగా కొన్ని మార్గదర్శకాలు ఇచ్చింది. వీటిని రాష్ట్రాలు తప్పకుండా అమలు చేయాలని సూచి ంచిం ది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం కూడా సమా చార హక్కు చట్టం ప్రకారం సమా చారం కోరుతూ వచ్చే దరఖాస్తులు, అప్పీళ్ల నిర్వహణ విషయంలో ఆర్టీఐ ఎంఐఎస్ పేరుతో కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది .ఫిబ్రవరి 18వ తేదీ నుంచి దీన్ని అమల్లోకి తెస్తున్నట్లు ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపు చేస్తే.. ఎస్మెమ్మెస్, ఈ-మెయిల్స్ ద్వారా అప్ డేట్స్, 30 రోజుల్లో ప్రాథమిక సమాచార అధికారి (పీఐవో) నుంచి సమాధానం వస్తాయి.దీనిపై అవసరమైతే ఫస్ట్ అప్పీలు, సెకండ్ అప్పీలు కూడా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. అలాగే వీటికి టైమ్ లైన్స్ కూడా ఇచ్చారు. జిల్లా నోడల్ ఆఫీసర్ అయితే 5 రోజుల్లో దరఖాస్తు ఫార్వర్డ్ చేయాల్సి ఉంటుంది. పీఐవో అయితే 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి. ఎఫ్ఏఏ అయితే 30 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలి. సెకండ్ అప్పీల్ విషయంలో 90 రోజుల్లో దాఖలు చేసుకోవచ్చు. ఈ దరఖాస్తుల్ని ఇంటి దగ్గరి నుంచే ఆన్ లైన్ లో చేసుకోవడంతో పాటు ట్రాకింగ్, అప్పీల్ కూడా చేసుకునే అవకాశం ఉంటుంది.

# వేసవి సెలవుల్లో తిరుమలకు పెరగనున్న రద్దీ.. వేగంగా దర్శనాలు పూర్తయ్యేలా టీటీడీ ఏర్పాట్లు



**తిరుమల:** వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలకు భక్తుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సమర్థవంతగా చేపడుతున్నట్లు టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని పద్మావతి అతిథిగృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో వేసవి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గత రెండు మూడు సంవత్సరాల వేసవి డేటాను విశ్లేషించి, దర్శనాల సంఖ్య, వేచి ఉండే సమయం, తర్వాత దర్శనాలకు క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సంఖ్య వంటి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లుగా తెలిపారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ, నడక దారి భక్తులకు మార్గమధ్యలో షెడ్ల ఏర్పాటు, మాడ వీధులు తదితర ప్రాంతాల్లో కూల్ పెయింటింగ్, అవసరమైన చోట్ల షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెంకయ్య చౌదరి వెల్లడించారు. అలాగే మజ్జిగ పంపిణీ పాయింట్ల సంఖ్యను పెంచి వేసవిలో భక్తుల దాహార్తిని తీర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.వేసవి సెలవుల్లో కుటుంబాలతో కలిసి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో వసతి సదుపాయాలు, అన్నప్రసాదం నిర్వహణను మరింత సమర్థంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నడకదారి భక్తులు, అధిక రద్దీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేసి మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.సామాన్య భక్తులు దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించి వీలైనంత త్వరగా దర్శనం కలిగేలా చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అదనపు ఈవో తెలిపారు. ఈసారి ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచి, గంటల వారీగా ఇన్--అవుట్ ఫ్లో, వేచి ఉండే సమయాన్ని ప్రతి నిమిషం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట తక్షణ నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వివిధ కేటగిరీల దర్శనాలను డేటా ఆధారంగా హేతుబద్ధంగా కంపార్ట్మెంట్లు, క్యూ లైన్లలో భక్తులు వేగంగా దర్శనం పొందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గత వేసవిలో జూన్ నెలలో సగటున రోజుకు 80 వేల నుంచి 82 వేల మందికి దర్శనం కల్పించామని, అలాగే 2026 జనవరిలో రోజుకు సగటున 74 వేల మందికి పైగా దర్శనం కల్పించినట్లు గుర్తు చేశారు. ఇది సమర్థవంతమైన టైమ్ మేనేజ్‌మెంట్, అన్ని విభాగాల సమన్వయంతో సాధ్యమైందని వివరించారు.
వేసవిలో భక్తులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా టీటీడీ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తాయని అదనపు ఈవో
ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# తిరుపతి ఎక్స్‌ప్రెస్ ఇకపై..



**తిరుపతి:**తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు రైల్వే అధికారులు శుభవార్త అందించారు. రైళ్ల రాక పోకలను మరింత మెరుగుపర్చే దిశగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. తిరుపతి- రామేశ్వరం మధ్య రాకపోకలు సాగించే ఎక్స్ ప్రెస్ ఫ్రీక్వెన్సీని పెంచారు. అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన తిరుపతి రూట్ లో వేలాదిమంది భక్తులు, ఇతర ప్రయా ణికులకు రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే క్రమంలో ఈ తాజా చర్యలు తీసుకున్నారు.తిరుపతి- రామేశ్వరం మధ్య నడిచే మీనాక్షి ఎక్స్ ప్రెస్ ఇకపై వారంలో నాలుగు రోజుల పాటు అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం మూడు రోజుల పాటు మాత్రమే రాకపోకలు సాగిస్తూ వస్తోంది. చాలాకాలంగా ఉన్న డిమాండ్ ఇది. తమిళనాడు చిట్టచివరి ప్రాంతం నుంచి ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుపతికి నేరుగా రైలు కనెక్టివిటీ కల్పించే ఎక్స్ ప్రెస్ ఇది. ప్రయాణికుల నుంచి అంచనాలకు మించిన ఆదరణ ఉండే రైలు ఇది.దీని ఫ్రీక్వెన్సీని పెంచాలని, వారంలో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల నుండి పలు విజ్ఞప్తులు అందాయి. వీటిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై తాజాగా రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. మార్చి 3వ తేదీ నుంచి ఈ ఎక్స్ ప్రెస్ వారంలో నాలుగు రోజుల పాటు అందుబాటులో ఉంటుంది.నంబర్ 16780 రామేశ్వరం - తిరుపతి ఎక్స్‌ప్రెస్ ప్రస్తుతం గురు, శుక్ర, ఆదివారాల్లో నడుస్తోంది. కొత్తగా మంగళవారం కూడా తోడైంది.

**Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com**